# జిల్లా ఏర్పాటుతో ఎనలేని అభివృద్ధి

- జిల్లా కేంద్రంలో న్యాయస్థానం ఏర్పాటు చేశాం
- జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్
- ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన యువ న్యాయవాదులు
- కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానం



బీఆర్ఎస్‌లో చేరిన న్యాయవాదులకు గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్

జగిత్యాల కలెక్టరేట్, నవంబర్ 3: జిల్లా ఏర్పాటుతోనే జగిత్యాల ఎనలేని అభివృద్ధి సాధించిందని జగిత్యాల నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సంజయ్‌కుమార్ అన్నారు. అందులో భాగంగా న్యాయస్థానం కూడా ఏర్పాటు చేసినట్లు, జిల్లా కోర్టుతో ప్రజలకు సత్వర న్యాయసేవలు అందుతున్నాయని పేర్కొన్నారు. జగిత్యాల బార్ అసోసియేషన్‌కు చెందిన పలువురు యువ న్యాయవాదులు సంజయ్‌కుమార్ ఆధ్వర్యంలో శుక్రవారం బీఆర్ఎస్‌లో చేరారు. వీరికి ఎమ్మెల్యే గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, జిల్లా ఏ ర్పాటుతో జిల్లా కోర్టు, పోక్సో కోర్టుతో పాటు ఏడు కోర్టులకు నూతనంగా వచ్చాయన్నారు. కోర్టుల భవనాల కోసం స్థలాన్ని సైతం కేటాయించామని తెలిపారు. జిల్లా కోర్టులో కేసుంటే గతంలో మన న్యాయవాదులు, కక్షిదారులు పాత జిల్లా కేంద్రానికి వెళ్లేవారిని, కానీ జిల్లా కోర్టు ఏర్పాటుతో న్యాయవాదులకు, కక్షిదారులకు దూరభారం తగ్గిందన్నా రు. ఏడు కోర్టుల ఏర్పాటుతో జిల్లా కేంద్రానికి నిరంతరం వేలాది మంది జనం వచ్చిపోయే వారితో కోర్టు చుట్టుపక్కల ప్రాంతాల్లో చిరువ్యాపారులు సైతం లాభపడుతున్నారన్నారు. నిరాదరణ, నిరక్ష్యానికి గురైన జగిత్యాలను వి ద్య, వైద్యం, వ్యవసాయం, మౌలిక వసతుల కల్పనతో పట్టణాన్ని అద్భుతంగా అభివృద్ధి చేశామన్నారు. గతంలో ఒకే ఒక్క పార్కు ఉండేదని, కరీంనగర్ రోడ్డువైపు అమరవీరుల స్తూపం వద్ద, ఇతర ప్రాంతాల్లో పార్కులు ఏర్పాటు చేసి పట్టణ ప్రజలు సేద తీరేందుకు, ఆహ్లాదంగా గడిపేందుకు వీలుకల్పించామని వివరించారు. పార్టీలో చేరిన వారిలో ఎరుపటి మహేందర్, బాలె ప్రవీణ్, గుగ్గిల్ల రాజేందర్, విశ్వ దత్తు, లింగంపెల్లి సురేశ్, చెట్టె రాజ్‌కుమార్, ఎండీ అక్బర్ ఉన్నారు. కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు మెట్ట మహేందర్, చీటి రామకృష్ణారావు, పార్టీ పట్టణాధ్యక్షుడు గట్టు సతీశ్, ప్రధాన కార్యదర్శి ఆనందరావు, రామిడి జగన్, సద్దాం, సురేశ్, బెజ్జారపు గోపి తదితరులు ఉన్నారు.



సారంగాపూర్: నాగునూర్ గ్రామంలో ఇంటింటి ప్రచారం చేస్తున్న నాయకులు, కార్యకర్తలు



రాయికల్ : ప్రచారం చేస్తున్న నాయకులు

# కాంగ్రెస్‌కు ఓటేస్తే కరెంట్ కష్టాలు తప్పవు

- కాంగ్రెస్‌కు పాలన చేతగాదు
- ప్రజలు ఆలోచించి నిర్ణయం తీసుకోవాలి
- గ్రామాల్లో బీఆర్ఎస్ శ్రేణుల జోరుగా ప్రచారం

**కాంగ్రెస్‌కు ఓటేస్తేనే కరెంట్ కష్టాలు తప్పవని, ఆ ఇబ్బందులు మళ్లీ రావొద్దంటే బీఆర్ఎస్ పార్టీనే గెలిపించాలని ఆ పార్టీ శ్రేణులు గ్రామాల్లో ప్రచారం చేస్తున్నారు. కాంగ్రెస్‌కు పాలన చేతగాదని, ప్రజలు ఆలోచించి అభివృద్ధి చేసే బీఆర్ఎస్‌కు మద్దతివ్వాలని కోరారు.**

రాయికల్, నవంబర్ 3: పట్టణంలోని పలు వార్డుల్లో, కిష్టంపేట గ్రామంలో బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే సంజయ్‌కుమార్‌కు మద్దతుగా బీఆర్ఎస్ నాయకులు శుక్రవారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా వార్డుల్లో, గ్రామంలో కౌన్సిలర్లు, నాయకులు ప్రభుత్వ పథకాలను, మ్యానిఫెస్టోను ప్రజలకు వివరిస్తూ డాక్టర్ సంజయ్ కుమార్ ఎమ్మెల్యేగా గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

సారంగాపూర్, నవంబర్ 3: మండల కేంద్రంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు, గ్రామ సర్పంచ్ గుర్రాల రాజేందర్‌రెడ్డి నాయకులు, కార్యకర్తలతో కలిసి జగిత్యాల బీఆర్ఎస్ నియోజకవర్గ అభ్యర్థి, ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్‌కు మద్దతుగా ఇంటింటికీ తిరుగుతూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సంజయ్ కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని, రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పలు అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఏలేటి గంగారెడ్డి, గ్రామ బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు. నాగునూర్ గ్రామంలో నాయకులు, కార్యకర్తలు ఇంటింటి ప్రచా రం నిర్వహించారు. గ్రామశాఖ యూత్ అధ్యక్షుడు జంగిలి మహేశ్ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఎమ్మె ల్యే సంజయ్ కుమార్‌కు మద్దతుగా గ్రామంలో ఇంటింటికీ తిరుగుతూ కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ చిట్నేని రవీందర్ రావు, గ్రామ బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



సారంగాపూర్ : మండలకేంద్రంలో ఇంటింటి ప్రచారం చేస్తున్న మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు, నాయకులు

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

మల్లాపూర్, నవంబర్ 3: వేంపల్లి గ్రామానికి చెందిన గుమ్ముల ఎర్రన్న(70) అనే వ్యక్తి అనారోగ్యంతో మృతి చెందాడు. కాగా వీరి కుటుంబ సభ్యులకు శుక్రవారం గ్రామపంచాయతీ పాలకవర్గ ఆధ్వర్యంలో దహన సంస్కరణల నిమిత్తం రూ.10వేలను అందజేశారు. ఇక్కడ ఉపసర్పంచ్ రాజనర్సయ్య, ఎంపీటీసీ గుగ్లావత్ భూమి, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## లక్ష్మీపూర్‌లో గొర్రెలకు మేకలకు పీపీఆర్ టీకాలు

జగిత్యాల, నవంబర్ 3: లక్ష్మీపూర్ గ్రామంలో శుక్రవారం 4733 గొర్రెలు, 545 మేకలకు పీపీఆర్ టీకాలు వేశారు. ఇక్కడ కల్లెడ ఇన్‌చార్జి వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ హిమజ, వెటర్నరీ లైవ్ స్టాక్ అధికారులు కందుకూరి పూర్ణచందర్, రాజేశ్, దైవ వీణ, ఆఫీస్ సబార్డినేట్లు రాజు, అనిత, వెంకటమ్మ, పెంపకం దారులు ఉన్నారు.




సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ యాస్మిన్ బాషా

## ప్రతి ఒక్కరూ పోలింగ్‌లో పాల్గొనాలి

**ప్రెస్‌మీట్‌లో కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా ..**

జగిత్యాల కలెక్టరేట్, నవంబర్ 3: అసెంబ్లీ ఎన్నికల పోలింగ్‌లో ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకునేలా చర్యలు చేపడుతున్నామని కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా అన్నారు. అసెంబ్లీ ఎన్నికలకు గెజిట్ నోటిఫికేషన్ వెలువడిన నేపథ్యంలో ఎస్పీ సన్‌ప్రీత్‌సింగ్ తో కలిసి కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా శుక్రవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోని మూడు నియోజకవర్గాలకు జరుగనున్న ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. కోరుట్ల నియోజకవర్గానికి కోరుట్లలోని ఎస్ఎఫ్ఎస్ స్కూల్‌లో ఎలక్షన్ సామగ్రి డిస్ట్రిబ్యూషన్, రిసప్షన్ కేంద్రాన్ని, జగిత్యాల నియోజకవర్గానికి జగిత్యాలలోని మినీ స్టేడియంలో, ధర్మపురి నియోజవర్గానికి ధర్మపురిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో డిస్ట్రిబ్యూషన్, రిసప్షన్ కేంద్రాలను ఏర్పాటు చేశామని, అదేవిధంగా మూడు నియోజకవర్గాలకు సంబంధించిన ఓట్ల లెక్కింపును నూకపెల్లిలోని డాక్టర్ వీఆర్‌కే ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహిస్తామని, ఇందుకు అన్ని ఏర్పాట్లు చేశామని వివరించారు. ఓటరు నమోదు, షిఫ్టింగ్, మార్పులు, చేర్పుల కోసం చేసుకున్న దరఖాస్తులను ఈ నెల 10వ తేదీ వరకు పరిశీలించి 11న సప్లిమెంటరీ ఓటరు జాబితాను విడుదల చేసి ఎలక్టోరల్ మదర్ రోల్‌తో పాటు సప్లిమెంటరీ రోల్‌ను ఎన్నికల సంఘం గుర్తింపు పొందిన జాతీయ, రాష్ట్ర స్థాయి పార్టీలకు ఉచితంగా అందజేస్తామన్నారు.ఈ సందర్భంగా ఎస్పీ సన్‌ప్రీత్ సింగ్ మాట్లాడుతూ, ఎన్నికలకు పటిష్ట బందోబస్తు చర్యలు చేపట్టామని, స్థానిక పోలీసులతో పాటు 11 కంపెనీల కేంద్ర బలగాలు, ఇతర రాష్ట్ర పోలీసు సిబ్బందితో బందోబస్తు నిర్వహిస్తామన్నారు. అదేవిధంగా సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై ప్రధానంగా దృష్టి కేంద్రీకరించామని, ఎన్నికలకు సమస్యలు సృష్టించేవారు, నేర చరిత్ర కలిగిన వారు రౌడీషీటర్లు, ట్రబుల్ మంగర్స్‌ను ఇప్పటికే బైండోవర్ చేశామని వెల్లడించారు. లైసెన్స్ కలిగి ఉన్న గన్స్‌ను సైతం డిపాజిట్ చేసుకున్నామన్నారు. జిల్లాలో ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు పోలీస్ శాఖ అన్ని చర్యలు తీసుకుంటుందని, జిల్లా అడ్మినిస్ట్రేషన్‌తో సమన్వయం చేసుకుంటూ విధులు నిర్వహిస్తున్నామన్నారు. జిల్లాలో ఇప్పటి వరకు రూ. 2.24 కోట్ల నగదు, రూ. 19.4 లక్షల విలువ చేసే మద్యం, ఓటర్లకు ప్రలోభాలకు గురిచేసే రూ. 1.26 కోట్ల విలువైన వస్తువులు, రూ.14.8 లక్షల విలువైన బంగారం, మొత్తం కలిపి రూ. 3.65 కోట్ల విలువైనవి సీజ్ చేశామన్నారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ బీఎస్ లత పాల్గొన్నారు.

## జిల్లాస్థాయి క్రీడా పోటీలు

జగిత్యాల, నవంబర్ 3: జిల్లా కేంద్రంలోని క్లబ్‌లో అండర్–14, అండర్–17 బాల బాలికలకు షటిల్ బ్యాడ్మింటన్, టెబుల్ టెన్నిస్, మినీ స్టేడియంలో క్రికెట్ ఎంపిక పోటీలు నిర్వహించినట్లు ఎస్‌జీఎఫ్ జిల్లా కార్యదర్శి బీ లక్ష్మీరాంనాయక్ తెలిపారు. పోటీల్లో ఎంపికైన విద్యార్థులు ఉమ్మడి జిల్లా స్థాయి పోటీల్లో పాల్గొననున్నారు. పోటీల నిర్వహణలో పెటా అధ్యక్షుడు విశ్వప్రసాద్, కార్యదర్శి అశోక్, పీడీలు, పీఈటీలు కృష్ణప్రసాద్, అజయ్, దయాకర్, వేణు, భాస్కర్, కిశోర్, భూమేశ్, సతీశ్, అప్సర్ ఖాన్, కోటేశ్వర్, వెంకటలక్ష్మి, జమున, మల్లీశ్వరీ పాల్గొన్నారు.

## చిట్టి పొట్టి సన్నరకాలపై రైతులకు అవగాహన

సారంగాపూర్, నవంబర్ 3: మండల కేంద్రంలో జీనెక్స్ సీడ్స్ ఆధ్వర్యంలో రైతులకు చిట్టి పొట్టి 801 సన్నకరంపై క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించారు. చిట్టి పొట్టి రకం వాడడం వల్ల అధిక దిగుబడులు సాధించవచ్చని కంపెనీ ప్రతినిధులు రైతులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కంపెనీ ప్రతినిధులు రాజశేఖర్, లక్ష్మణ్, శివ, డీలర్ కొక్కు ఉపేందర్, రైతులు తదితరులు పాల్గొన్నారు.



సారంగాపూర్‌లో రైతులకు అవగాహన కల్పిస్తున్న కంపెనీ ప్రతినిధులు